విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించండి: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేషన్): నగర వ్యాప్తంగా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి స్వచ్ఛ నెల్లూరు సాకారానికి కృషి చేయాలని అధికారులు, సిబ్బందిని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 21 వ డివిజన్ మాగుంట లే అవుట్, వసంతోపు తదితర ప్రాంతాలను కమిషనర్ బుధవారం అధికారులతో కలిసి పరిశీలించారు. స్థానికంగా ఉన్న వివిధ వీధుల్లో డ్రైను కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలని, దోమల నిర్మూలనకు మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం స్థానికంగా ఉన్న మాగుంట సుబ్బరామిరెడ్డి ప్రజా పార్కును సందర్శించిన కమిషనర్ పార్కులో అవసరమైన మౌలిక వసతులు, క్రీడా వ్యాయమ సామగ్రిని వెంటనే అందుబాటులోకి తేవాలని సూచించారు. పార్కులో పచ్చదనం పెంచేందుకు, సందర్శకులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మొయిళ్ళ గౌరి, నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తుపాను నష్టాలను పరిశీలించిన మండల అధికారుల బృందం

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు అల్లూరు మండలాల పరిధిలో మాండూస్ తుఫాన్ కారణంగా దెబ్బతిన్న సాగునీటి కాలువలను మండల ప్రత్యేక అధికారి మృదుల ఆధ్వర్యంలోని అధికారుల బృందం బుధవారం పరిశీలించింది. అల్లూరు సింగపేట కప్పరాలతిప్ప రైతుల ఆయకట్టుకు సంబంధించిన పొలాలకు సాగు నీరు అందించే పంట కాలవలు మరమ్మతులకు గురి కావడంతో వాటిని రిపేరు చేసేందుకు 66 పనులను గుర్తించి 3.5 కోట్ల రూపాయల అంచనాలను తయారుచేసి పరిపాలన ఆమోదం కోసం కలెక్టర్ కు సమర్పిస్తున్నామన్నారు. రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించినందున సాగునీటి కాలువల మరమ్మతులు వెంటనే చేపట్టాలన్న కలెక్టర్ ఆదేశాల మేరకు కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి శీనా నాయక్ పర్యవేక్షణలో ఈ నివేదికలు తయారు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ డి ఈ పద్మ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీదేవి, ఇరిగేషన్ ఏఈ జలీల్ అహ్మద్‌ఉన్నారు.

బోగోలులో పట్టపగలు చోరీలు

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మేజర్ పంచాయతీలో బుధవారం పట్టపగలు రెండు వరస దొంగతనాలు జరిగాయి. బాధితుల కథనం మేరకు.. బోగోలు బృందావనానికి చెందిన రవీంద్ర అనారోగ్య కారణంగా వైద్య చికిత్స కోసం నెల్లూరుకు వెళ్లాడు. ఇంటికి తాళం వేసి ఉండడంతో అదనుగా భావించిన దొంగలు కిటికీ చువ్వలను వంచి 15 సవర్ల బంగారు నగలు దొంగిలించారు. చెంచులక్ష్మి పురం లోని షేక్ శంషాద్ మిరపకాయల గోడౌన్ లో పనికి వెళ్లి ఉన్న సమయంలో 3.5 సవర్ల బంగారు నగలను 2000 రూపాయల నగదును తస్కరిం చారు. ఈ రెండు దొంగతనాలు ఉదయం 10 గంటల నుండి 11:30 ప్రాంతంలో జరిగి ఉంటాయని భావిస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు బిట్రగుంట ఇన్చార్జి ఎస్ఐ శెట్టిపల్లి సుమన్ కేసు నమోదు చేసి వేలిముద్రల నిపుణులతో దర్యాప్తు చేస్తున్నారు.

పప్పులవీధి యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి విడనాడాలి
కార్మికుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలి

- కార్మిక సంఘాల నేతలు డిమాండు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పప్పుల వీధి యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిని వీడి లోడింగ్ అండ్ అన్ లోడింగ్ ముఠా కార్మికుల న్యాయమైన కోర్కెలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు సిరాజ్, సిఐటియు నెల్లూరు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం నుండి యాజమాన్యం నిర్లక్ష్య వైఖరికి నిరసనగా కార్మికులు చేస్తున్న సమ్మెకు సంఘీ భావంగా బుధవారం పప్పుల వీధిలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు, యాజమాన్యాలకు మధ్య కూలిరేట్ల ఒప్పందం గడువు పూర్తయినా యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుండడంతో విధి లేని పరిస్థితుల్లో కార్మికులకు సమ్మెలోకి పోయారని అన్నారు. యాజమాన్యాల నిర్లక్ష్య వైఖరి ఈ సమ్మెకు కారణమని, నిబంధనల మేరకు కార్మికులు అనేక విడతలుగా యాజమాన్యాలకు నోటీసులు ఇచ్చిన స్పందించకుండా నిరంకుశంగా వ్యవహరిస్తున్న కారణంగా సమస్య మరింత జటిల మవుతోందన్నారు. సమస్యను పరిష్కరించే వైపుగా యాజమాన్యాలు కార్మిక సంఘాల నేతలతో చర్చలు జరపడం లేదని, పాడింది పాటగా వారు చెప్పిందే వేదం అనే దూరంలో వ్యవహరిస్తున్న కారణంగా చర్చలలో ప్రతిష్టంభన నెలకొందన్నారు. నిబంధనల మేరకు కాల పరిమితి పూర్తి అయిన వెంటనే అగ్రిమెంటు ప్రకారం కూలి రేట్లు పెంచాల్సి ఉన్నా రేట్లు పెంచకపోగా రెచ్చగొట్టే ధోరణితో యాజమాన్యం వ్యవహరి స్తోందని విమర్శించారు. ఇప్పటికైనా యాజమాన్యం ముందుకు వచ్చి కార్మికుల న్యాయ మైన కోర్కెలు పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని లేకుంటే కార్మికులకు సంఘీ భావంగా అన్ని కార్మిక సంఘాలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరిం చారు. తమ హక్కులు సాధించుకునేందుకు కార్మికులు చేస్తున్న సమ్మెకు ఏఐటీయుసి, సిఐటీయు అనుబంధ సంస్థలు సహకారం అందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కత్తి శ్రీనివాసులు, పి సూర్యనారాయణ , రఫీద్, ఫయాజ్, ఎఐటియుసి నాయకులు మున్నా నాగేందర, రోసి రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి వినతి పత్రం అందజేసిన ఏఐవైఎఫ్

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: పోలీస్ ఉద్యోగ వయస్సు పరిమితిని పెంచాలని, ప్రిలిమ్స్ పరీక్ష 44 రోజులనుండి 90 రోజులకు పెంచాలని డిమాండ్ చేస్తూ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆయన చిత్రపటానికి ఏఐవైఎఫ్ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా మాట్లా డుతూ ముఖ్యమంత్రి ప్రత్యక్షంగా ప్రజా సమస్యలపై వినతి పత్రాన్ని అందచేయడానికి అవకాశం కల్పించడం లేదని, అందుకే ఆయన చిత్రపటానికి వినతి పత్రం అందజేస్తూ నిరసన తెలియజేస్తున్నామని అన్నారు. 2018 తరువాత పోలీస్ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేశారని నాలుగు సంవత్సరాలుగా నిరుద్యోగులు కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరుగుతూ నోటిఫికేషన్ కోసం వేచి చూస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం వయస్సు పరిమితిని పెంచకుండా నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులకు అన్యాయం చేయడమే అని వాపోయారు. కేవలం 6511 ఉద్యోగాలకు దాదాపు 8 లక్షల అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని పోలీసు శాఖలో ఖాళీగా వున్న మొత్తం ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని, కానిస్టేబుల్ ఎస్సై ఉద్యోగా ల వయస్సు పరిమితిని పెంచాలని, కానిస్టేబుల్ ఎస్సై పోస్టు లకు, 35 వరకు పెంచాలని డిమాండు చేశారు. తెలంగాణ 3సంవత్సరాలు తమిళనాడు4 సంవత్సరాలు వయసు పరిమితి పెంచాయని రాష్ట్రప్రభుత్వం కూడా వయసు పరిమితి పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు గౌస్, వాహనాల మధు, మస్తాన్, గయాజ్, ఎన్ మధు పవన్, శివం పాల్గొన్నారు.

వాయు కాలుష్య యంత్రం ఏర్పాటు

విశాలాంధ్ర- ముత్తుకూరు: వాయు కాలుష్యాన్ని కొలిచే యంత్ర పరికరాన్ని పంట పాలెం పంచాయతీ కార్యాలయం పై సర్పంచ్ ఆలపాక శ్రీనయ్య ప్రారంభిం చారు. బుధవారం కృష్ణపట్నం ఎడిబుల్ ఆయిల్ రిఫైనరీ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఈ యంత్ర పరికరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సీనయ్య తెలిపారు. పామాయిల్ ఫ్యాక్టరీలు నుండి వెలువడే వాయు కాలుష్యాన్ని లెక్కించేందుకై ఈ యంత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందువల్ల ఈ ప్రాంతంలో పరిశ్రమల నుండి వెలువడే కాలుష్యం ఏ మేరకు ఉన్నది దానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి అనే విషయాలను శాస్త్రీయంగా తెలుసుకునే అవకాశం ఉంటుం దన్నారు. ఈ పరికరాన్ని ఏర్పాటుచేసిన రిఫైనరీ అసోసియేషన్ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రావి విజయ్ కుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ బ్రహ్మానందం, సచివాలయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఇమామి ఆయిల్ ప్రెసిడెంట్ నారాయణ మూర్తి, సౌత్ ఇండియా ఆయిల్స్ హెచ్ఆర్. చంద్రమౌళి, అదాని కృష్ణపట్నం ఆయిల్స్ జిఎం. విశాల్ పాల్గొన్నారు.

విధులలో అలసత్వం వస్తే చర్యలు తప్పవు: సబ్ కలెక్టర్

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని సచివాలయ సిబ్బంది విధులలో అలసత్వం వహిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక అన్నారు. బుధవారం మండలంలోని కళవల్ల గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు సలహాలు చేశారు అనంతరం వారు మాట్లాడుతూ 100 శాతం బయోమెట్రిక్ హాజరు వేయాలని సిబ్బందికి సూచించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలతో క్రమశిక్షణగా మెలగాలని అన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు వచ్చే సంక్షేమ పథకాలు లను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాలి అన్నారు. సిబ్బంది స్పష్టంగా రికార్డులు తయారు చేసు కోవాలన్నారు. నిత్యం ప్రజలకు సిబ్బంది అందుబాటులో ఉండా లన్నారు. అనంతరం గ్రామానికి చెందిన పర్రె పిచ్చయ్య అనే రైతు సర్వే నెంబర్ 225/14. 5ఎకరాలు మ్యుటేషన్ చేయమని పెట్టు కున్న అర్జీ పై విచారణ చేశారు. రికార్డులను పరిశీలించి న్యాయం చేస్తానని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుంద రమ్మ, ఆర్ ఐ నర్సయ్య, మండల సర్వేయర్ శ్రీలక్ష్మి, వీఆర్ ఓ బాదుల్లా, సర్పంచ్ దుగ్గిరాల రాఘవులు కార్యదర్శి శ్రీహరి, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- మనుబోలు: నెల్లూరు జిల్లావెంకటాచలం మండలం చెముడుగుంట లోని శ్రీడ్స్ కళ్యాణ మండపంలో బుధవారం వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని రాష్ట్ర వ్యవసాయ,సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.రక్తదాన శిబిరంలో పాల్గొన్నయువతకు, విద్యార్థులకు మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అనంతరం మంత్రి కాకాణి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో కనీవిని ఎరుగని విధంగా అన్ని వర్గాల సంక్షేమమే పరమావధిగా భావించి నిరంతరం ప్రజాశ్రేయస్సు కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిండు నూరేళ్ల సంపూర్ణ ఆయురా రోగ్యాలతో రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా ఉండాలని ఆకాంక్షించారు. గత మూడు రోజులుగా మొక్కలు నాటడం, రంగవల్లికలు , క్విజ్, వ్యాసరచన,వక్తృత్వ పోటీలు, క్రీడా సంబరాలు, రక్తదాన శిబిరాలు ఇలా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ రాష్ట్ర ప్రజలు పెద్ద ఎత్తున ముఖ్యమంత్రికి తమ ఆశీస్సులు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర నెట్ క్యాబ్ డైరెక్టర్ దాసరి భాస్కర్ గౌడ్, రాష్ట్ర యువత ఉపాధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గ పార్టీ పరిశీలకురాలు కోడూరు కల్పలత, మాజీ జెడ్పిటిసి మందల వెంకట శేషయ్య,గుంజి రమేష్, ముంగర రవీంద్రారెడ్డి, కోసూరు కోటేశ్వరరావు గౌడ్, రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు , వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేషన్): నెల్లూరు నగరంలోని డా. వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా నగర డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ , నుడా చైర్మన్ ముక్కాల ద్వారకనాథ్, జిల్లా వైసీపీ నాయకులు చిట్టమూరి ప్రవీణ్ కుమార్ రెడ్డి , దార్ల వెంకటేశ్వర్లు , కలికి శ్రీధర్ రెడ్డి , షేక్ హాజీ కార్పొరేటర్లు దామవరపు రాజశేఖర్, ఇంతియాజ్, గోగుల నాగరాజు తదితరులు కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దామవరపు రాజశేఖర్, ఇంతియాజ్, గోగుల నాగరాజు. నాయకులు దార్ల వెంకటేశ్వర్లు, హాజీ, మునవర్, వడ్లముడి చంద్ర, జనార్దన్ రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- కోవూరు: జనం కోసం పుట్టి ప్రతి నిత్యం ప్రజలు కు సేవలు అందించి అర్హులైన వారికి కోట్లాది రూపాయలు సంక్షే మ ఫలాలు అందించిన ఏపీసీఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను గంగవరం పంచాయతీ లో బుధవారం సర్పంచ్ లక్ష్మి కుమారి ఉపసర్పంచ్ మోషా ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరిగింది. మాజీ మంత్రి కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి శాశ్వతఎమ్మెల్యే గా కొనసాగాలని అభినందనలు తెలిపారు. కోవూరు నియోజకవర్గం అభి వృద్ధి ప్రదాత గా ఉన్న ఎమ్మెల్యే కు ప్రజలు అండ మెండుగా ఉందని ఉపసర్పంచ్. గోద మోషా అన్నారు. ఈ కార్యక్రమం లో అడపాల శ్రీనివాసులు రెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీనివాసా రెడ్డి, వార్డ్ మెంబర్లు ఉషా, జ్యోతి మస్తాన్, శ్రీహరి రమేష్ పాల్గొన్నారు. సంతోషం సంబరాలతో కేకులు కట్ చేసి పంచి పెట్టారు.

విశాలాంధ్ర- విడవలూరు: విడవలూరు మండలంలోని వావిళ్ళ గ్రామంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీఎం జన్మదిన సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తాతారామా

మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని, ప్రజలందరూ చాలా సంతోషంగా ఈ వేడుకను జరుపుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కిష్టయ్య, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటరీ లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- కలువాయి: కలువాయి నందు వైసీపీ సీనియర్ నాయ కుడు, మాజీ మండల ఉపాధ్యక్షులు ఎం.కృష్ణ రెడ్డి అధ్వర్యంలో సీఎం జగన్ కలువాయి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాలు మండలం లోని ఎంపీపీ లక్ష్మి దేవి,వైస్ ఎంపీపీ పెంచల నర్సారెడ్డి ,మండలం లోని వైసీపీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, వైసీపీ ఆయా గ్రామాల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య సీఎం జగను జన్మ దిన వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత వైసీపీ కార్యాలయం నుండి కలువాయి బస్టాండ్ వరకు ర్యాలీ గా వచ్చి దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి అనంతరం భారీ కేక్ కట్ చేసి జగనన్న కి విషెస్ తెలియజేసి సంబరాలు జరుపు కున్నారు. అనంతరం బస్టాండ్‌లో స్వీట్స్ ,కేక్ పంచిపెట్టారు.

విశాలాంధ్ర- నెల్లూరు: నగర పంచాయతీ అయిన అల్లూరు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీపీ దర్శకుంట శశిరేఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అండగా నిలిచారని ఇతర రాష్ట్రాలకు కూడా జగనన్న ఆదర్శంగా నిలిచారని రాష్ట్ర అభివృద్ధి జగనన్నకే సాధ్యమని అన్నారు. ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి మస్తాన్ వైస్ ప్రెసిడెంట్ గుమ్మడి సురేంద్ర యాదవ్ ఎంపిటిసి కాళహస్తి రఘు, దర్శకుంట వెంకయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర- అనుమసముద్రంపేట: ఆంధ్రప్రదేశ్ ఖ్యాతిని దేశ, ప్రపంచ స్థాయిలో చాటి చెప్పే విధంగా వినూత్నంగా పాలన సాగిస్తూ వివిధ రాష్ట్రాలకు మార్గదర్శకుడుగా నిలిచిన ఏపీ యువ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేరుగాంచారని ఏఎస్పేట మండల వైసీపీ కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 50వ పుట్టినరోజు వేడుకలు స్థానిక బస్టాండ్ సెంటర్లో ఆయన వర్గీయులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మొదటగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సంధాని భాష, కొల్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని మండల కన్వీనర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వక్ఫ్‌బోర్డ్ వైస్ చైర్మన్ షౌకత్ అలీ, సొసైటీ అధ్యక్షులు నరసింహారెడ్డి,నాయకులు కోటిరెడ్డి ,షబ్బీర్ ,శ్రీనివాస్ రెడ్డి ,వెంకటేశ్వర్ రెడ్డి, జిలాని, రమణయ్య, మాజీ ఏఎంసి డైరెక్టర్ ఖాదర్బాషా, సుబ్బారెడ్డి, రామచంద్రారెడ్డి ,వెంకటేశ్వర్లు కె, కార్యకర్తలుపాల్గొన్నారు.

విశాలాంధ్ర- సీతారాంపురం: సీతారామపురం మండల కేంద్రంలోని సీతారామపురం సచివాలయం వద్ద మండలంలోని 9 మంది సచివాలయల సిబ్బంది ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సచివాలయ

మండల గౌరవ అధ్యక్షుడు బాలినేని ప్రవీణ్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని చుండి గ్రామం లో సర్పంచ్ ఇరుపని సతీష్ ఆధ్వర్యంలో బుధవారం చుండి బస్టాండ్ లోని వైయస్సార్ విగ్రహం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ జగనన్న రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అండగా నిలిచారని ఇతర రాష్ట్రాలకు కూడా జగనన్న ఆదర్శంగా నిలిచారని రాష్ట్ర అభివృద్ధి జగనన్నకే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ సతీష్ తో పాటు ఇరుపని అంజయ్య,మండలసోషల్ మీడియా కన్వీనర్ ఇరుపని రమేష్, ముతకని రామాంజయ్య, ఇరుపని వెంకటేశ్వర్లు, కామినేని నరసింహం, గొర్ల వీరయ్య,గౌరవరపు నాగేంద్ర బాబు,సజ్జల కొండయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలం విశ్వనాథరావు పేట మేజర్ పంచాయతీ సచివాలయంలో బుధవారం గ్రామ పంచాయతీ సర్పంచ్ గండూరి మంజుల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సచివాలయ సిబ్బంది గ్రామ పంచాయతీ అధికారులు వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. మండలంలోని బిట్రగుంట పంచాయతీ సచివాలయంలో కూడా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు జరిగాయి.

విశాలాంధ్ర- అనుమసముద్రంపేట: విభజన చట్టంలోని హామీలను కేంద్రం అమలు పరచకుండా నిర్లక్ష్యం వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం కష్టపడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని మండల పరిషత్ అధ్యక్షుల రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షురాలు బి పద్మజా రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదినోత్సవం సందర్భంగా ఏఎస్ పేట మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో పలు శాఖల అధికారులతో కలిసి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మొదటగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలువురు నాయకులు సిరిగిరి వెంకటేశ్వర్ రెడ్డి, పులిమి వెంకట రమేష్ రెడ్డి, రంగారెడ్డి ,చెంచు రెడ్డి మాల్యాద్రి నాయుడు, శ్రీనివాసులు నాయుడు, ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధి సంక్షేమం గురించి వివరించి మరొకసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా తెలియజేశారు. సచివాలయ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాదర్ వలీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పుట్టినరోజు తో పాటు సచివాలయాల ఏర్పాటు దినోత్సవం కూడా డిసెంబర్ 21 అని తెలిపారు. లక్షలాదిమంది నిరుద్యోగులకు ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా ఉద్యోగాలు కల్పించి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా చేయడం ఒక్క జగన్మోహన్ రెడ్డికే సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి ముందుచూపు వల్ల ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ప్రజలకు అనేక ఇబ్బందులు తొలగి పాలన వారి ముందుకే వెళ్లిందని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఎంపీపీ పద్మజా రెడ్డి తెలిపారు. కార్యాలయ ఏవో శ్రీనివాస రావు గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం స్థాపనకు ముఖ్యమంత్రి కార్యరూపం దాల్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఉపాధి హామీ, వైయస్సార్ క్రాంతి పథం, కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, ఎంపీడీవో కార్యాలయ ఉద్యోగులు, నాయకులు బ్రహ్మారెడ్డి, తిరుపతి రెడ్డి, శ్రీహరి , ఏపీవో నవీన్ కుమార్ పాల్గొన్నారు.

జగన్ ఇళ్లకు శంకుస్థాపన

విశాలాంధ్ర- కోవూరు: కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి అనుమతి మేరకు గుమ్మళ్ళ దిబ్బలో బుధవారం జగన్ జన్మదినంను పురస్కరించుకొని జగనన్న కాలనీ లో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో డిసిఎంఎస్ చైర్మెన్ నిరంజన్ రెడ్డి. సొసైటీ పిఏసీఎస్ చైర్మెన్ రామిరెడ్డి మల్లి కార్జున్ రెడ్డి కోవూరు ఏఎంసీ చైర్మెన్ రాధా కృష్ణ రెడ్డి, కోవూరు మండల ఉప ప్రజా పరిషత్ అధ్యక్షులు శివుని నరసింహులు రెడ్డి, జడ్పీటీసీ శ్రీలత, ఎంపీటీసీ సుప్రజ, ఎంపీడీఓ శ్రీహరి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయండి: డిఎల్‌పిఓ

విశాలాంధ్ర- ఉదయగిరి: మండలంలోని గ్రామపంచాయతీలలో 100 శాతం ఇంటి పన్నును వసూలు చేయాలని డి ఎల్ పి ఓ ఆదినారాయణ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయాన్ని ఆయన మండలంలోని కార్యదర్శులతో సమావేశమై మాట్లాడుతూ లేఅవుట్లపై దృష్టి పెట్టాలన్నారు జగనన్న స్వచ్ఛ సంకల్పన అన్ని రకాల టాక్సు 100 శాతం వసూలు చేయాలన్నారు. పంచాయతీలలో కార్యదర్శులు ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వారికి పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి ఐజాక్ ప్రవీణ్ మండల కోఆర్డినేటర్ షేక్ గాజుల ఇమ్రాన్ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెట్రోల్, డీజల్‌లో నీరు
వాహన దారులు బెంబేలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లోని భారత్ పెట్రోల్ బంక్ లో ఆయిల్ లో నీరు కలిసి వుండ దంతో వాహన దారులు భార త్ బంకులో ఆయిల్ పట్టి కొద్ది దూరం పోగానే ఆగిపోవడం తో మెకానిక్ దగ్గరకు తీసికెళితే ఆయిల్ లో నీరు వుండడం తో ఇంజన్ ఆగి పోయిందని తెలి తెలపడంతో వాహనదారు లు బంకు యజమానిని అడిగితే తాము ఏమీ చేయలేమని తెలియజెప్పడం తో పోలీసుల కు సమాచారం అందించారు. వారు కూడా పరిశీలించి, నీరు కలిసి వుండడం పరిశీలించారు. ఈ బంకు లో ఇది వరకు కూడా ఆరోపణలు వున్నాయి. సంబంధిత అధికారులు భారత్ పెట్రో ల్ బంకు తగు చర్యలు తీసు కోని వాహన దారుల ఇబ్బందు లను గ్రహించాలని పెట్రోల్ బంకు లోని ట్యాంకర్ల లోని ఆయిల్‌ను తీసి పరిశుభ్రం చేసేవరకు పెట్రో ల్ బంకు ను తాత్కాలికంగా మూసి మరమ్మతులు అయిన తరువాత బంకు తెరిచే విధంగా యజమాని పై తగు చర్యలు తీసుకోవాలని వాహన దారులు తెలిపారు.

పొలంబడి..క్లస్టర్ డెమోపై శిక్షణ

విశాలాంధ్ర- మర్రిపాడు: మర్రిపాడు మండలం కంపసముద్రం గ్రామంలో జొన్న పంటలోపొలంబడి, క్లస్టర్ డెమో శిక్షణ తరగతులను ఆత్మ డిపిడి శివన్నారాయణ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏరువాక కేంద్రం కీటక శాస్త్రవేత్త సురేఖ దేవి మాట్లాడుతూ జొన్న, మొక్కజొన్న పంటలలో రసాయనిక పురుగుమందులను వినియోగించకుండా సహజ పద్ధతులలో నివారించుకోవాలని తెలియజేశారు. కత్తెర పురుగు ను గమనించుకొనుటకు ఎకరాకు 5 చొప్పున లింగాకర్షణ బొట్టులను ఏర్పాటు చేసుకోవాలి, బుట్టలలో పురుగులు గమనించిన తరువాత వేప నూనె (1500-3000 పిపిఎం) 5 మి.లీ, లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. తొలి దశ పురుగులను గమనించినట్లయితే క్లోరిఫైరిఫాస్ 2.5 మి.లీ లేదా నోవల్యురాన్ 1 మి.లీ, లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. 3,4 దశలలో పురుగులను గమనిస్తే ఎమామెక్టిన్ బెంజోయేట్ 0.4గ్రా, లీటర్ ఎన్నింటికి కలిపి పిచికారి చేసుకోవాలి. పెద్ద పురుగులు గమనించినట్లయితే విషపు ఎరలను తయారు చేసుకోవాలి, విషపు ఎరను తయారు చేసుకోవడానికి 5 కేజీల తవుడు, అరకిలో బెల్లం కలిపి పులియబెట్టిన తరువాత 200 గ్రా తయోడికార్బ్ ను కలిపి ఉండలుగా చేసి సాయంత్రం వేళలో జొన్న, మొక్కజొన్న మొక్కల మొవ్వులలో వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌సీ ఏడిఏ మారుతీ దేవి, ఉదయగిరి ఏడిఏ బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారి రామ్మోహన్ , గ్రామ వ్యవసాయ సహాయకు రాలు శ్రావణి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

పారిశ్రామిక సందర్శనలో ప్రకాశం విద్యార్థులు

విశాలాంధ్ర- నెల్లూరు: నాలుగు గోడల మధ్య బోర్డు చదువులకు పరిమితం కాకుండా కందుకూరు లోని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు పారిశ్రామిక సందర్శనకు ప్రాధాన్యమిస్తున్నట్లు కరస్పాం డెంట్ కంచర్ల రామయ్య, సాంకేతిక డైరెక్టరు డాక్టర్ కే.విజయ్ శ్రీనివాసులు ఒక సంయుక్త ప్రకటనలో వెల్లడించారు. ఇందులో భాగంగా రెండవ సంవత్సరం ఎలక్ట్రికల్ విద్యార్థులు బుధవారం నెడ్ కాప్ విండ్ మిల్, నెల్ కాస్ట్ ఐరన్ కంపెనీలలో వివిధ విభాగాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు విండ్ మిల్ పనితీరును కంపెనీ ప్రతినిధి ద్వారా విద్యార్థులు సంపూర్ణంగా తిలకించి ఆలకించారని ఈఈఈ విభాగ అధ్యాపకులు యస్ఎం రూప, మీరా షరీఫ్, ఏడుకొండలు, ఎస్ కే ఆరిఫ్ లు పేర్కొన్నారు. 2004లో నెల్లూరులోని నరసింహ కొండలో 2.50 మెగావాట్ల విండ్ ఫామ్‌ను, జొన్నవాడ కామాక్షి దేవాలయం మరియు నరసింహ స్వామి దేవాలయన్ని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల రెండోవ సంవత్సరం ఇఇఇ విద్యార్థులు సందర్శిం చారు. విండ్ టర్బైన్లు ఎలా పని చేస్తాయి, విండ్ టర్బైన్లు గాలిలోని గతి శక్తిని యాంత్రిక శక్తిగా ఎలా మారుస్తాయి అనే అంశాన్ని అలాగే ఈ యాంత్రిక శక్తి ద్వారా జనరేటర్ విద్యుత్‌గా ఎలా మార్చగలదు అనే అంశాన్ని కళ్ళకు కట్టిన గా ప్లాంట్ మేనేజర్ వి. రామలింగయ్య విద్యార్థులకు వివరించారు. అలాగే విండ్ మిల్లు నందు ఉన్న వివిధ పరికరాలైనటువంటి మొత్తం ప్లాంట్ నీ ఆటోమేటిక్ గా కంట్రోల్ చేసే స్విచ్చింగ్ యార్డ్, కరెంట్ ను కొలిచే కరెంట్ ట్రాన్స్ఫర్మర్, గాలి వేగాన్ని, గతిని సూచించే అనిమోమీటర్, టర్బైన్-జనరేటర్ స్పీడ్ కంట్రోల్ చేసే గేర్ బాక్స్, కంట్రోల్ పానెల్ పని తీరును ప్రయోగాత్మకంగా విద్యార్థులు అర్థం చేసుకునే అవకా శం దొరికిందని ఆనందం వ్యక్తపరచారు. నెల కాస్ట్ ఐరన్ కంపెనీ ఆటోమొబైల్ వాహనాలకు అవసరమైన విడిభాగాలను తయారు చేస్తుందని అకాడమిక్ ఇన్ చార్జి ఎస్.ఎం.మీరావలి తెలిపారు. ప్రపంచ దేశాలలో విడిభాగాల తయారీలో అగ్రగామి కంపెనీగా కంపెనీ ప్రతినిధులు విద్యార్థులకు వివరించారు రైల్వే బోగీలు, వీల్స్ తో పాటు భారీ వాహనాల తయారీకి అవసరమైన రిమ్ములు, బేరింగ్స్, కూడా నెల్ కాస్ట్ లో తయారవుతున్న విషయాన్ని విద్యార్థులు పరిశీలించారు.1000 మెట్రిక్ టన్నుల విడిభాగాలు ఏటా తయారవుతాయని కంపెనీ అధికారులు తెలిపారని విద్యార్థులతో ఉన్న అధ్యాపక వర్గం వివరించిది. గ్లోబల్ కంపెనీ గా ప్రసిద్ధి చెందిననెల్ కాస్ట్ కంపెనీ సందర్శన అవకాశాన్ని కల్పించిన అధికారులకు ఎం.బీ.ఏ విభాగపు సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ దస్తగిరి కృతజ్ఞతలు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లాలో ప్రతి పౌరుడు పచ్చదనానికి ప్రాధాన్యత ఇస్తూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఇంట మొక్కలు నాటాలని నెల్లూరు జిల్లా సామాజిక విభాగం అధికారి శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. జగనన్న పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లాలో ఇప్పటివరకు 8.6 లక్షల మొక్కలు నాటినట్లు శ్రీనివాసరావు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచనలు ఆశయాలకు అనుగుణంగా అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సూచనలు, నెల్లూరు జిల్లాకు చెందిన వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబుల సహాయ సహకారంతో మొక్కలు నాటే కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. అక్టోబరు, నవంబర్, డిసెంబరు మాసాలలో జిల్లాలోని 8 నియోజకవర్గాలలో 12 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకు 8.6 లక్షల మొక్కలు నాటినట్లు శ్రీనివాసరావు వెల్లడించారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గంలోనూ ప్రజా ప్రతినిధులు, నాయకులు స్వీయ మార్గ నిర్దేశికులుగా ప్రతి ఇంటా మొక్క నాటాలన్న లక్ష్యంతో పచ్చదనానికి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని శ్రీనివాసరావు కోరారు. ఇందుకోసం జిల్లా సామాజిక వనవిభాగం ద్వారా కలప, పూలు ,ఫలాలు ఇచ్చే మొక్కలతో పాటు పర్యావరణ పరిరక్షణలో ఔషధ మొక్కలను తమ శాఖ ద్వారా అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. ముఖ్యంగా ఇండ్ల వద్ద నాటు కునేందుకు ఫలాలనిచ్చే మొక్కలు జామ, దానిమ్మ, నేరేడు, చింత తో పాటు ఔషధ మొక్కలు కానుగ, వస, కలబంద మొక్కలు పంపిణీ చేశామన్నారు.వాటితో పాటు పూల మొక్కలైన ఎర్రతురాయి, పద్ధతురాయి మొక్కలను అందజేశామని సామాజిక మనవిభాగం అధికారి తెలిపారు. గ్రీన్ నెల్లూరులో భాగంగా కలప నిచ్చే ఎర్రచందనం, టేకు ,ఏపీ, గంగిరాయి, మొక్కలను ప్రతి ఇంట నాటారన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు కార్యాలయాల ఆవరణలో మొక్కలు నాటాలని ఆయన సూచించారు.

ఘనంగా నారా బ్రాహ్మణి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: సౌత్ మోపూర్ కలుజులు మిట్ట ఎస్టి కాలనీలో నారా బ్రాహ్మణి పుట్టినరోజు వేడుకలు జలదంకి సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వ్యాపార రంగంలో తనదైన ముద్ర వేస్తూ, నవతరం మహిళలకు ఆదర్శంగా నిలుస్తోన్న నందమూరి వారి ఆడపడుచు, నారావారి ఇంటి వెలుగు నారా బ్రాహ్మణి కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మీరు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పాముజుల ప్రదీప్, అన్నం సుధాకర్ గౌడ్, రామయ్య, బండి సీనయ్య, మల్లికార్జున, నేరెళ్ల బాలకృష్ణ, మస్తానయ్య, మురళి, మహేంద్ర, అజయ్ పాల్గొన్నారు.

50 కేజీల కేక్ కటింగ్

విశాలాంధ్ర- మర్రిపాడు: మర్రిపాడు మండల కేంద్రం ఎంపీడీవోకార్యాలయ ఆవరణలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలను మర్రిపాడు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ బొర్రా వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు మండల వైఎస్సార్సీపీ నాయకులు సమక్షంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి 50 కేజీల కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు.ఆత్మకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన మండల నాయకులకు కార్యకర్తలకు వైఎస్ఆర్సిపి అభిమానులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి నాయకులు సోమల మాధవ రెడ్డి,గంగినేని రవీంద్ర బాబు, కోనంకి శ్రీనివాసులునాయుడు, లక్ష్మీరెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నారాయణస్వామి, వెంగళరెడ్డి, శీను, మైనార్టీ నాయకులు ఎస్.కె మౌలాలి, ఖాదర్ భాషా,నాయబ్, శ్రీను, హరితేజ, హజ్రత్ రెడ్డి, నారాయణరెడ్డి,విష్ణు,శివ వైఎస్ఆర్సిపి అభిమానులు పాల్గొన్నారు.

ఎరువుల షాపులు తనిఖీ

విశాలాంధ్ర -జలదంకి: జలదంకి మండలం లోని ఎరువుల దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు.కావలి ఏడిఏ కన్నయ్య, విడవలూరు వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య జలదంకి వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి షాపులలో తనిఖీలు నిర్వహించారు.. స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. యూరియా నిల్వలను పరిశీలించారు. ఎమ్మార్పీకి మించి అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నాణ్యమైన ఎరువులు, పురుగుమందులను రైతన్నలకు అందించాలని షాపుల యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జలంకి మండల వ్యవసాయ అధికారిని శైలజ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో సీఈఓ ఆధ్వర్యంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు నందు ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, డిసిసిబి మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ సిబ్బందికి ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని ముందు ప్రీ క్రిస్మస్ వేడుకలను కార్యాలయ సిబ్బందితో కలిసి ఈరోజు కార్యాలయం జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సంతోషాలతో హాయిగా జీవితం గడపాలని ఆ దేవుని కోరుకుంటూ అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి ఆలయ హుండీలు లెక్కింపు

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైనపెంచలకోనలో స్వయం భువుగా వెలసియున్న పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారిఅల యము నందు గల హుండీ లు లెక్కింపు బుధవారం ఆలయ పాలకవర్గ చెర్మన్ చెన్ను.తిరు పాల్ రెడ్డి ధర్మకర్తలు,ప్రధాన అర్చకులు,పెంచలకోన ఔట్ పోస్ట్ పోలీస్,గోనుపల్లి విఆర్ఓ జిల్లా బ్యాంక్ రిటైర్డ్ అసోసియే షన్ నెల్లూరు వారు,ఆలయ సి బ్బంది హుండీ లెక్కింపులోపాల్గొన్నారు.85 రోజులకుహుం డీ లెక్కింపులో నగదు రూ1,01,90, 468 రూపాయలు,మిక్స్ బంగారు ఆభ రణాలు కేజీ 4.100 గ్రాములు, విదేశీ డాలర్స్ వచ్చిన వి.శ్రీవారి నిత్యఅన్నదానం హుం డి ద్వారా నగదు రూ.5,86,55 6 రూపాయ లు ఆదాయం వచ్చిందని, హుండీ లెక్కింపు పర్యవేక్షణలో నెల్లూరుజిల్లా ఎండోమెంట్స్ అదికారి మరియు ఇన్స్పెక్టర్ ఆర్ కే.చైతన్య హాజరైనారని తెలిపారు.

చంద్రబాబు జిల్లా పర్యటన పై టిడిపి ముఖ్య నేతల సమీక్ష

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు: ఈనెల 28 29 30 తేదీల్లో మాజీ ముఖ్యమంత్రివర్యులు, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు జిల్లా టిడిపి ముఖ్య నేతలు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ అబ్దుల్ అజీజ్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ జెడ్ శివ ప్రసాద్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుటూరు మురళి కన్నబాబు, టిడిపి సీనియర్ నాయకులు వెమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి మాజీ జెడ్ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్ళపాక అనురాధ, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి విజేత రెడ్డి లు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు పలు అంశాల గురించి చర్చించుకున్నారు. చంద్రబాబు పర్యటన విజయవంతం చేసే దిశగా కొన్ని నిర్ణయాలను తీసుకున్నారు.

విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదే: మంత్రి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: తల్లిదండ్రులకు బిడ్డలు ఆస్తి అయితే, ఆ బిడ్డలకు తానిచ్చే ఆస్తి విద్య మాత్రమేనని భావించి కోట్లాది రూపాయలతో విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుం దని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉదయం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా 8వ తరగతి విద్యార్థులకు ఉచిత ట్యాబ్ ల పంపిణీకి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టగా, కావలిలోని జడ్పీ హైస్కూల్లో ఉచిత ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు తో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆర్థిక సమస్యలతో పేద విద్యార్థులు చదువుకు దూరం కాకూడదనే సంకల్పంతో భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విద్య వ్యవస్థలో అమ్మ ఒడి వంటి వినూత్న కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి, ప్రతి పేద బిడ్డ చదువుకు ముఖ్యమంత్రి అండగా నిలిచారన్నారు. నాడు నేడు పథకంతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ కు దీటుగా తీర్చిదిద్దారన్నారు. అలాగే విద్యార్థులకు మరింత మెరుగైన విద్యను సులభంగా అందించాలనే లక్ష్యంతో బైజుస్ కంటెంట్ తో రూపొందించిన ట్యాబ్ లను ఉచితంగా అందించేందుకు సీఎం శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి తమ తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా ఉన్నతంగా రాణించాలని మంత్రి ఆకాంక్షించారు. జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ చేయడం శుభ పరిణామన్నారు. కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు మాట్లాడుతూ జిల్లాలో నాడు నేడు మొదటి విడతలో 1059 పాఠశాలల్లో అభివృద్ధి పనులు పూర్తి చేశామని, రెండో విడతలో 1370 పాఠశాలల్లో అభివృద్ధి పనులను ఫిబ్రవరిలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో 20869 మంది 8వ తరగతి విద్యార్థులకు, 2880 మంది ఉపాధ్యాయులకు బైజుస్ కంటెంట్ తో రూపొందించిన ట్యాబ్ లను వారం రోజుల్లోగా అందజేస్తామన్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ అన్ని రంగాల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇచ్చే భూమి, ఇల్లు వంటి ఆస్తి శాశ్వతంగా ఉండకపోవచ్చు కానీ జగనన్న అందించే విద్య మాత్రం శాశ్వతంగా తోడుగా ఉంటుందన్నారు. తొలుత హ్యాపీ బర్త్డే జగన్ మామయ్య అంటూ విద్యార్థుల కేరింతలు, ఆనందోత్సాహాల నడుమ కేక్ కట్ చేసిన ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు ట్యాబ్ లను పంపిణీ చేశారు. ముందు కావలి జడ్పీ హైస్కూల్ క్రీడా మైదానంలో సీఎం జన్మదిన సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్, రక్తదాన శిబిరాన్ని మంత్రి ప్రారంభించి, క్రీడాకారులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జంపని రాఘవులు, ఎంపీపీ కొండమ్మ, సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్బారావు, ఉప విద్యాశాఖ అధికారి హరి ప్రసాద్, ఆర్డీవో శీనా నాయక్, కావలి డిడిఓ కనకదుర్గ భవాని హెచ్ఎం నీరజ, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పల్నాడును వల్లకాడు చేస్తున్నారు: టీడీపీ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నరసరావు పేటలో టీడీపీ సీనియర్ కార్యకర్త ఇబ్రహీంను వైసీపీ నేతలు హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, మాచర్లలో మొన్నటి విధ్వంసం మరువక ముందే పల్నాడులో మరో ముస్లీం కార్యకర్తను పొట్టన పెట్టుకున్నారని ఈ దురాగతనాకి పాల్పడిన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అణుచరుడుపై కఠినమైన చర్యలు తీసుకోవాలని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి షేక్. అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ, వైసీపీ ఉన్మాదులను రాష్ట్రం నుంచి ప్రజలు తరిమి కొట్టే రోజులు దగ్గర లోనే ఉన్నాయని వైసీపీ నేతలు టీడీపీ కార్యకర్తలను పొట్టన పెట్టుకోవడం తగదన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక మైనార్టీలను ఊచకోత కోస్తున్నారు. ఇకనైనా హత్యా రాజకీయాలు ఆపకపోతే వైసీపీకి మిగిలేది శంకరగిరి మాన్యాలే అన్నారు. ఇబ్రహీం కుటుంబానికి ఎల్లవేళలా టీడీపీ అండగా ఉంటుందన్నారు.

ట్రాక్టర్ ను ఢీకొన్న కారు -ట్రాక్టర్ డ్రైవర్ మృతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నేషనల్ హైవే సాక్షి ఆఫీసు ఎదురుగా బుజ బుజా నెల్లూరు వైపు వెళుతున్న ట్రాక్టర్ విజయవాడ నుండి చెన్నై వైపు వెళుతున్న టిఎస్07జిఎక్స్9099 నెంబర్ గల కారు ఢీకొన్నాయి. వెంకటాచలం మండలం తిక్కవరపు పదు గ్రామం గిరిజన కుటుంబానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ ఈగ వెంకయ్య 108 వాహనంలో గవర్నమెంట్ హాస్పిటల్ తరలించగా మృతి చెందాడు.

సంక్షేమం అభివృద్ధి కొనసాగాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- ఉదయగిరి: రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి ఫలాలు కొనసాగాలంటే మరోమారు రాష్ట్రానికి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని స్థానిక ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్లో జగనన్న 50వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి మొదటగా మేకపాటి నివాసం నుంచి నియోజకవర్గం ప్రచార కార్యదర్శి శాంతి కుమారితో కలిసి పార్టీ నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్సిపి అభిమానులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కలిసి ర్యాలీగా పుట్టినరోజు వేడుకలు జరిగే రావడానికి చేరుకున్నారు. రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. సుమారు 25 మంది వరకు రక్తదానం చేశారు. 50 కిలోల కేకును 11మెట్లతో తయారు చేయించి అభిమానుల హర్షధ్వానాల మధ్య కట్ చేశారు. ఈ సమయంలో సభ ప్రాంగణం చప్పట్లతో నినాదాలతో ఓరి ఇచ్చింది జగనన్న ఆటలు పోటీల నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ట్యాంక్ బండ్ సమీపంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి సొసైటీ అధ్యక్షులు కల్లూరు రమణారెడ్డి మాజీ సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్ రెడ్డి, ఉప సర్పంచ్ షేక్ ముర్తుజా, హుస్సేన్ జిల్లా మైనార్టీ నాయకులు కిల్లి సలీం జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ గడాల్సి ఎస్థాని, సర్పంచ్ కల్లూరు వెంకటేశ్వర రెడ్డి, గౌస మొహిద్దిన్, మండల కన్వీనర్లు సర్పంచులు ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

విశాలాంధ్ర- ఉదయగిరి: మండల పరిధిలోని కుర్రపల్లి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకల బుధవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా శకునాలపల్లి సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- రాపూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి జన్మదినోత్సవ వేడు కలను ఘనంగా నిర్వహించారు బుధవారం జగన్మోహన రెడ్డి పు ట్టిన రోజు సంద ర్భంగా రాపూ రు సిహెచ్ లో బ్ల డ్ బ్యాంక్ క్యాంప్ నిర్వహించ డం జరిగిం ది.ఆ బ్లడ్ బ్యాంక్ క్యాంప్ నం దు వేపినపి ప్రదామి క అరోగ్య కేంద్రం వైద్యాధికారి వివిసూర్య ధర్మేంద్ర బ్లడ్ డొనే షన్ చేశారు.

విశాలాంధ్ర- జలదంకి: వంటేరు యువసేన ఆధ్వర్యంలో జలవంకి మండలంలోని బ్రాహ్మణ కాక గ్రామంలో బుధవారం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 50వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వ హించారు. కావలి మాజీ ఎమ్మెల్యే ఒంటరి వేణుగోపాల్ రెడ్డి స్వగ్రామమైన బ్రాహ్మణక్రాకలో వంటేరు అభిమానులు 20 కేజీల భారీ కేకులు కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఒంటరి ఆదేశాలతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. బ్రాహ్మణక్రాక సర్పంచ్ ఇండ్ల సుధాకర్, వార్డ్ మెంబర్ మధు, వి ఆర్ ఏ లు, యువకులు రక్తదానం చేశారు. తొలుత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.భారీగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో బాలకోటయ్య, పంచాయతీ సెక్రెటరీ నీరజ, పాండురంగారెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి , వంటేరు అభిమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా నగర శాసనసభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ గారి ఆధ్వర్యంలో నగర నియోజకవర్గం లోని 3, 4, 5, 10, 15, 16, 39, 40, 42, 43, 48, 53, 54 డివిజన్ లలో ఆయా డివిజన్ కార్పొరేటర్లు వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు, కార్యకర్తల తో కలిసి ముఖ్యమంత్రి జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేకు కటింగ్, చీరాల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పోలంరెడ్డి లక్ష్మీ ప్రత్యూష, సంక్రాంతి అశ్విని, ఓబిలి రవి చంద్ర, కిన్నెర ప్రేమ్ కుమార్, వేనాటి శ్రీకాంత్ రెడ్డి, షేక్ కరిముల్లా, దేవరకొండ సుజాత, డివిజన్ ఇన్చార్జిలు గణేశం వెంకటేశ్వర్లు రెడ్డి, షేక్ సిద్దిక్, షేక్ ముజీర్, జంగమ కార్పొరేషన్ చైర్ పర్సన్ వావిలేటి ప్రసన్న, వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు మానికల సునీల్, ముస్లిం సంచార జాతుల చైర్ పర్సన్ సయ్యద్ ఆసిఫా, వక్ఫ్ బోర్డు జిల్లా అధ్యక్షులు మీరా మొహిద్దిన్ పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా నెల్లూరు రూరల్ మైనారిటీ వింగ్ ఆధ్వర్యంలో ఆటో నగర్‌లోని మైనారిటీ గురుకుల పాఠశాల లో రాష్ట్ర వైసీపీ కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి విద్యార్థుల తో కలసి కేక్ కట్ చేశారు. తరువాత 300 మంది విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే ఉత్తమ విద్యను అందించడానికి ఏపీ ముఖ్యమంత్రి బాటలు వేస్తున్నార న్నారు. విద్యార్థులకు టాబ్ లను అందించి పేద విద్యార్థులకు మోడరన్ విద్యను అందించే ప్రయత్నం చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి మన జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సత్తార్, డివిజన్ ఇంచార్జి సాయి రెడ్డి, రియాజ్ ,జిల్లా వక్ఫ్ బోర్డు సెక్రటరీ సంధాని బాషా,మైనారిటీ నాయకులు షంషుద్దీన్ ,జిలాని,మౌలా,జాహిద్,ఆరిఫ్, హంషీద్ అలీ,అమీర్ జాన్,ఖాదర్ బాషా పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నెల్లూరు గాంధీ బొమ్మ వద్ద డిప్యూటీ మేయర్, వైసీపీ సీనియర్ నేత రూప్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలను నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఈ వేడుకలకు నుడా ఛైర్మన్ ముక్కాలద్వారా హాజరయ్యారు. ఈ సందర్భం గా డిప్యూటీ మేయర్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆయన జన్మదిన పురస్కరించుకొని నెల్లూరు నగరంలో సేవా కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నామన్నారు. నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ మాట్లా డుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో వైసీపీ కార్పొరేటర్ దామవరపు రాజశేఖర్, గోగుల నాగరాజు, ఇంతియాజ్, దార్ల వెంకటేశ్వర్లు, చిట్టమూరు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కలికి శ్రీధర్ రెడ్డి, హాజీ పాల్గొన్నారు. నెల్లూరు నగరంలోని వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా నగర డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకనాథ్ , జిల్లా వైసీపీ నాయకులు చిట్టమూరి ప్రవీణ్ కుమార్ రెడ్డి, , దార్ల వెంకటేశ్వర్లు, కలికి శ్రీధర్ రెడ్డి, షేక్ హాజీ, కార్పొరేటర్లు దామవరపు రాజశేఖర్, ఇంతియాజ్, గోగుల నాగరాజు కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దామవరపు రాజశేఖర్, ఇంతియాజ్, గోగు ల నాగరాజు. నాయకులు దార్ల వెంకటేశ్వర్లు, హాజీ, మునవర్, వడ్లము డి చంద్ర, జనార్దన్ రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ధనలక్ష్మీపురంలో రక్తదాన శిబిరం

నెల్లూరు రూరల్ నియోజకవర్గం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కాటంరెడ్డి వేణుగోపాల్ రెడ్డి నివాసం వద్ద బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ వ్యాప్తం గా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహిం చామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పేనేటి సుధాకర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 19వ డివిజన్ ఇంచార్జ్ నూకరాజు మదన్‌మోహన్ రెడ్డి, బ్లడ్ బ్యాంక్ ఆర్గనైజర్ కుంచాల విజయ్ భాస్కర్, భాస్కర్ నాయుడు నేతలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకల సందర్భంగా మాజీ మంత్రి, వెంకటగిరి నియోజక వర్గ శాసన సభ్యులు ఆనం రామనారా యణరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను రాపూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చెన్ను బాలకృష్ణారెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో బత్తిన పట్టాభి రామిరెడ్డి పాల్గొన్న వైసీపీ మండల కన్వీనర్ నల్ల వడ్లవెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో రాపూరు వ్యవసాయ మార్కెటింగ్ వైస్ చైర్మన్ గంగి శెట్టివెంకటేశ్వర్లు, వైసీపీ మండల నాయకులు దుగ్గిరెడ్డి నరసింహరెడ్డి, మధురెడ్డి, రాఘ వరెడ్డి, మండల నాయకులు, ఎంపిటిసిలు,సర్పంచ్ లు, అది కారులు,కార్యకర్తల సమక్షంలో ముఖ్యమంత్రి జగ న్మోహన్ రెడ్డి 50 వ జన్మ దిన వెడుకలను ఘ నంగా నిర్వహించారు. ముందు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఆనం, చెన్ను కేక్ క ట్ చేసి ఒకరికొకరు తిని పించు కున్నారు. అనంతరం మొక్కలు నాటారు. అనంతరం రెడ్ క్రాస్ వారిచే ఏ ర్పాటు చేసిన బ్లడ్ క్యాంపు ను సందర్శించి బ్లడ్ ఇచ్చిన దాత లకు పండ్లు,బ్రెడ్,పాలు ఇచ్చారు.

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా నగర శాసనసభ్యులు డాక్టర్ పి.అనీల్ కుమార్ ఆధ్వర్యంలో డిప్యూటీ మేయర్ ఎం.డి.ఖలీల్ అహ్మద్ వైసీపీ నాయకులతో కలిసి కోటమిట్ట నుండి గాంధీ బొమ్మ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, అక్కడ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజన్న భవన్ లో ఏర్పాటు చేసిన కేకు కటింగ్‌లో వైసీపీ నెల్లూరు నగర నియోజకవర్గ పరిశీలకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డితో కలిసి కేకు కటింగ్ చేశారు. రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కర్తం ప్రతాప్ రెడ్డి, వేలూరు మహేష్, ఓబిలి రవిచంద్ర, వేనాటి శ్రీకాంత్ రెడ్డి, ఊటుకూరు నాగార్జున, నీలి రాఘవరావు, కిన్నెర మాల్యాద్రి, మొగళ్ళపల్లి కామాక్షీదేవి, కిన్నెర ప్రేమ్ కుమార్, పొట్లూరి రామకృష్ణ ఆచారి, షేక్ కరిముల్లా, ఏ.పి. ఆగ్రో డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ కొణిదల సుధీర్, ఆఫ్కాఫ్ చైర్మన్ కొండూరు అనీల్ బాబు, జంగమ కార్పొరేషన్ చైర్ పర్సన్ వావిలేటి ప్రసన్న, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



విశాలాంధ్ర -కోవూరు: డిఎబి చైర్మెన్ దొడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి ఆధ్వర్యంలో పలువురు పాల్గొని వైస్ జగన్ చేసిన మేలును కొని యాడారు. మాజీ మంత్రి కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి ఆదేశాలు ప్రకారం కార్యక్రమంను విజయ వంతం చేశారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు పచ్చిపాల రాధా కృష్ణ రెడ్డి వైస్ ఎంపీపీ శివుని నరసింహులు రెడ్డి వైస్సార్ కో ఆప్షన్ సభ్యులు జుబేర్. టీసీ శ్రీలత. ఎంపీపీ పార్వతి. జలజీవ్ చైర్మెన్ భాస్కర్. కేతం మల్లి. మోషా.నీలప రెడ్డి ప్రసాద్ రెడ్డి రామిరెడ్డి రెడ్డి మల్లికార్జున రెడ్డి. అధికారులు శ్రీహరి పాల్గొన్నారు. వైస్ జగన్ మోహన్ పుట్టిన రోజు బుధవారం కోవూరు వైసీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా వైసీపీ నాయకులు సంబరాలు జరుపుకుకొని ఆటలు పోటీలో విజేతలకు బహుమతులు ప్రదానం చేసారు.

విశాలాంధ్ర- కోవూరు: గంగవరం పంచాయతీ లో సర్పంచ్ లక్ష్మి కుమారి ఉపసర్పంచ్ మోషా ఆధ్వర్యంలో జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాజీ మంత్రి, కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి శాశ్వత ఎమ్మెల్యే గా కొనసాగాలని అభినందనలు తెలిపారు. సంతోషం, సంబరాలతో కేకులు కట్ చేసి పంచి పెట్టారు. కోవూరు నియోజకవర్గం అభి వృద్ధి ప్రదాత గా ఉన్న ఎమ్మెల్యే కు ప్రజలు అండ మెండుగా ఉందని ఉపసర్పంచ్. గోడ మోషా అన్నారు. ఈ కార్యక్రమం లో అడపాల శ్రీనివాసులు రెడ్డి, గోపాల్ రెడ్డి. శ్రీనివాసా రెడ్డి. వార్డ్ మెంబర్లు ఉషా. జ్యోతి మస్తాన్. శ్రీహరి రమేష్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో మెగా రక్తదాన శిబిరం, మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి యం సుందరవల్లి విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో 50 మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు నెల్లూరు రెడ్ క్రాస్ వారి సౌజన్యంతో, అనుబంధ కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ సహకారంతో దాదాపు 100 యూనిట్ల రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా పి.రామచంద్ర రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య విజయ నంద్ కుమార్ బాబు, ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త డా ఉదయ శంకర్ , ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా కె.సునీత డా కె వి .విద్యప్రభాకర్, ఆచార్య సుజా ఎస్ నాయర్,డా బి వి సుబ్బా రెడ్డి, డా టి.వీరారెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు బుచ్చిరెడ్డి పాలెం నగర పంచాయతీలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా నగర పంచా యతీ చైర్పర్సన్ సుప్రజా మురళి కౌన్సిలర్లు మండల నాయకులు ఘనంగా 40 కేజీల కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్ పర్సన్ లో వైసిపి నాయకులు ఎర్ర రెడ్డి గోవర్ధన్ రెడ్డి, మోర్ల మురళి మోహన్, శ్రీకాంత్ రెడ్డి, చెర్లో సతీష్ రెడ్డి, టంగుటూరు మల్లారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, జొన్నవాడ ఆలయ చైర్మన్ సుబ్రహ్మణ్యం నాయుడు పలువురు నాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి జన్మదినగా శుభాకాంక్షలు తెలిపారు . బస్టాండ్ ఆవరణలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి వేడుకలు చైర్మన్ సురా శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ ప్రాంతంలో జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదిన సందర్భంగా 50 కేజీల కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పోరా శ్రీనివాసరెడ్డి అల్లాబక్షు మురళి చిన్న అల్లాబక్షు మాట్లాడుతూ నల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి సేవలను కొనియాడారు. నెల్లూరు బ్యారేజ్ కి నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేరు పెట్టడం సంతోష్ కారణ మన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అభినందనలు తెలిపారు. మండలంలోని పెనుబల్లి జొన్నవాడ గ్రామాలలో వైసిపి నాయకులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జొన్నవాడ వైసిపి నాయకులు పిల్లిల్ల మోహన్ మురళీకృష్ణ, ఎంపీటీసీ నాటారు బాలకృష్ణ, సీనయ్య, సాగర్ పెనుబల్లి వైసిపి నాయకులు , సర్పంచ్ ఓడ పెంచలయ్య, కోవూరు మార్కెటింగ్ డైరెక్టర్ జొన్నవాడ ప్రసాదు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మ దిన సందర్భంగా బిఎంఆర్ ఇండస్ట్రీస్ అధినేత, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు ఆదే శాల మేరకు బిఎమ్ ఆర్ ప్రాసెస్ ప్లాంట్, దామవరంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కావలి వారి పర్యవేక్షణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 150 మంది రక్తదానాన్ని చేశారు. అంతకు ముందు ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ఉద్యోగస్తులందరూ సంతోషంతో ముఖ్యమంత్రికి శుభా కాంక్షల సందేశాన్ని పంపారు. ఈ కార్యక్రమంలో బిఎంఆర్ గ్రూపుల డైరెక్టర్ సు కుమార్ రెడ్డి, జనరల్ మేనేజర్ రమేష్, ఎక్స్‌పోర్ట్స్ మేనేజర్ శివకుమార్, ప్రొడక్షన్ మేనేజర్ రఘురాం, కావలి రెడ్ క్రాస్ సొసైటీ వారు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలను వలేటివారిపాలెం వైసీపీ కార్యాలయంలో ఘనంగా బుధవా రం ఉదయం 11 గంటలకు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ ఇంటూరి భారతి, ఎంపీపీ పొనుగోటి మౌనికహాజరై కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఇంటూరి హరిబాబు, పరిటాల వీరాస్వామి, అనుమోలు వెంకటేశ్వర్లు, యాళ్ళ హరి బ్రహ్మారెడ్డి, నాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, పరికూటి సంజీవరెడ్డి,నరేంద్ర రెడ్డి, ఇరుపని అంజయ్య,కుంభాల క్రాంతి,గురిజాలక్రిష్టయ్య, కట్టా హనుమంతురావు, సర్పంచ్ లు ఇరపని సతీష్, దేగా వెంకటేశ్వర్లు, వింజం వెంకటేశ్వర్లు, చెన్నెబోయిన ఓబుల కొండయ్య, దుగ్గిరాల రాఘవులు,ఎంపీటీసీ చౌడబోయిన యానాది, నాయకులు పెయ్యల మల్లికార్జున, గుత్తా గోపి, అనుమోలు సుబ్బారావు, మద్దాలి రామారావు,దాచర్ల రాఘవ,ప్రగడ వెంకటేశ్వర్లు,మద్దులూరి కొండలరావు,టెంకం కొండలరావు, కుమ్మరి మాల్యాద్రి, నర్రా రవికుమార్, దామా వెంకటేశ్వర్లు, దివి వీరయ్య, గోసు మాల్యాద్రి, ఎల్ఐసి మాల్యాద్రి,బాపతు మాల కొండారెడ్డి, నవులూరి హజరత్తయ్య, పర్రె జగదీష్, గుత్తా ఆంజనేయులు, దుప్పూరి ప్రసాదు, పూలిగుంట మాల్యాద్రి, కామినేని నరసింహం, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలు మండలం వెంకన్నపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా వైసీపీ సీనియర్ నాయకులు అడపాల శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపు కోవాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నామన్నారు. ప్రపంచ దేశాలకు ఆదర్శంగా సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ,రైతు భరోసా కేంద్రాలు ,నాడు-నేడు పథకం ద్వారా స్కూల్ ఆధునీకరణ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టారని పేర్కొన్నారు. ఆయన పరిపాలన 100 సంవత్సరాల పాటు కొనసాగాలని కోరారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి పేదవాడికి లబ్ధి చేకూరిలా చర్యలు తీసుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఆయన సేవలను కొనియాడారు తండ్రికి తగ్గ తనయుడిలా .పార్టీని స్థాపించి 151 సీట్లతో అధికారంలోకి వచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతోందని తెలిపారు. విజయవంతంగా ఐదు సంవత్సరాలు పూర్తి భావస్తున్న తరుణంలో రాష్ట్రానికి శాశ్వత సీఎంగా ఉండిపోతారని జోష్యం చెప్పారు. అంతకుముందు పాఠశాలలోని చిన్నారులు హ్యాపీ బర్తడే జగన్ మామయ్య అంటూ నినాదాలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి చిన్నారులకు పంచి పెట్టారు .ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.